# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

తేదీ: 26.05.2024 సమయం: 19.05 గంటలు

### ముఖ్యాంశాలు

1 చివరి దశ లోక్ సభ ఎన్నికల కోసం యూపీలో బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ , హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచార సభల్లో ఈ రోజు పాల్గొన్నారు.

2. లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎన్డీయే కూటమి తో కలసి అత్యధిక సీట్లు సాధిస్తుందని కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

3. రెమాల్ తుపాన్ ఈరాత్రికి తీరం దాటనుండటంతో... పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోంది.

4. ఐపీఎల్ టోర్నీలో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ , కోల్ కత్తా నైట్ రైడర్స్ మధ్య మరి కొద్దిసేపట్లో చెన్నైలోరసవత్తరమైన ఫైనల్ మ్యాచ్ జరగనుంది. హైదరాబాద్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

**UP PM RALLY :** ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ , మౌ, బన్స్ గావ్ ల లో ప్రధానమంత్రి బహిరంగ సభలో పాల్గొన్నారు. బిజెపి నేతృ లోని ఎన్డిఎ ప్రభుత్వ విధానాలు , మంచి ఉద్దేశాలపై ప్రజలు తమ ప్రభుత్వాన్ని మూడవ సారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు నిర్ణయించారన్నారు. దేశంలో పేద , దళిత, వెనుకబడి వర్గాల ప్రజలకోసం తాను ఉన్నానని చెప్పారు. షెడ్యూలు కులాలు , తెగలు, ఓబిసిలు, ఇతర వర్గాల రిజర్వేషన్లను మతం ప్రాతిపదికన ముస్లిం లకు ఇవ్వబోమని చెప్పారు . యోగీ ప్రభుత్వం మాఫియా కు

వ్యతిరేకంగా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. మిర్జాపూర్ , చాందౌలీ, ఘోరక్ పూర్ లలో పార్టీ అభ్యర్ధుల తరుఫున యుపి ముఖ్యమంత్రి , సీనియర్ బిజెపి నాయకుడు యోగీ ఈ రోజు ప్రచారంలో పాల్గొన్నారు. మోదీ నాయకత్వంలో నూతన భారతావని చూడడం మన అదృష్టం అని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అత్యంత శక్తివంతమైన దేశం గా భారత్ ఉండబోతుందని , అన్ని సరిహద్దుల గడచిన పది సంవత్సరాలుగా భద్రత నడుమ ఉన్నాయని చెప్పారు.
సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సలేంపూర్ , బలియాలలో ఈ రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ద్రవ్యోల్బణం , నిరుద్యోగం తో దేశ ప్రజలు విసిగి పోయారని ఆయన చెప్పారు. బిజెపి హయాంలో రైతులకు రెండింతల ఆదాయం అని చెప్పి మోసగించారని అన్నారు. పెద్ద పారిశ్రామిక వేత్తలకు , ఋణ ఎగవేత దారులకు 25,లక్షల ఋణాలు బిజెపి ప్రభుత్వంలో మాఫీ అయ్యాయని చెప్పారు. ఇంటి నేతృత్వంలోని ప్రభుత్వం వస్తే రైతులకు ఋణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. వారణాసిలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేదం మీడియాతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో రైతులు మోసపోయినట్లు భావిస్తున్నారని అన్నారు. **(NSD)**

**AMIT SHAH RALLY:** ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏతో కలిసి అత్యధిక స్ధానాలు సాధిస్తుంది బిజెపి సీనియర్ నాయకుడు , హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. బీహార్ లోని కరాకట్ పార్లమెంటు స్ధానంలో ఎన్.డి.ఎ అభ్యర్ధి తరుఫున అమిత్ షా ప్రచారం చేసారు. ర్యాలీ లో షా మాట్లాడుతూ ఎన్.డి.ఎ కు వేసే ప్రతి ఓటు మోదీ మరొక సారి ప్రధానమంత్రి అయ్యేందుకు సహాయ పడుతుందని అన్నారు . బీహార్ ఏడు దశలలోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏడవ చివరి దశలో జూన్ 1న కరకాటా లో పోలింగ్ జరుగుతుంది. **(NSD)**

**RAHUL GANDHI - HP RALLY :** హిమాచల్ ప్రదేశ్ లోని సిమ్లా పార్లమెంటరీ స్థానం కోసం, సిర్మౌర్ జిల్లాలోని నహాన్ లో సీనియర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈరోజు ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి వినోద్ సుల్తా న్ పు రికి మద్దతుగా రాహుల్ గాంధీ

ప్రచారం చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి చరిత్ర మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. 22 మంది రుణ ఎగవేత దారులకు సంబంధించిన 16 లక్షల కోట్ల రూపాయలను ప్రధానమంత్రి మాఫీ చేశారని , కానీ గతేడాది హిమాచల్ ప్రదేశ్ లో కురిసిన వర్షాల కారణంగా కలిగిన నష్టాన్ని సరిచేయడానికి 9వేల కోట్ల రూపాయలను కేటాయించలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. **(NSD)**

**Bihar Campaigning:** బీహార్లో వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు , కీలక నేతలు ఏడవ , చివరి లోక్ సభ ఎన్నికల కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 8 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో జూన్ 1న పోలింగ్ జరుగుతుంది. బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా జహానాబాద్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ..లోక్ సభ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి పూర్తిస్థాయి ఆధిక్యత సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం వలన ఓటర్లు మోదీ నాయకత్వంపై పూర్తిగా విశ్వాసం కలిగి ఉన్నారని ఆయన అన్నారు. ఇం డి కూటమి ప్రజల అభివృద్ధి కొరకు ఏనాడూ పనిచేయలేదని, అవినీతికి పాల్పడుతూ తమ కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చిందని ఆయన ఆరోపించారు. తర్వాత అర్రాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో జేపీ నడ్డా పాల్గొని కాంగ్రెస్, ఆర్జెడీలు ప్రజల సంపద దోచుకుంటున్నాయని, వాటిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపడుతున్నాయన్నారు. **(NSD)**

**J&K TURNOUT :** జమ్మూ కాశ్మీర్ లో అనంత్ నాగ్, రాజౌరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో చారిత్రాత్మకంగా పోలింగ్ నమోదైంది. జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఐదు దశలలో ఐదు నియోజకవర్గాల్లో జరిగిన పోలింగ్ లో 58 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగడానికి సహకరించిన పోలీసులు, రక్షణ సిబ్బంది, ప్రజలకు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సింహ్ అభినందనలు తెలిపారు. **(NSD)**

**PM-EX GRATIA :** గుజరాత్, ఢిల్లీ లో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటనల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ప్రమాదంలో మరణించినవారి కుటుంబ సభ్యులకు రెండు లక్షలు , గాయపడిన వారికి యాభైవేలు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుండి ప్రకటించినట్లు సామాజిక మాధ్యమం ద్వారా పిఎంఒ తెలిపింది. **(NSD)**

**EVE. REMAL :** బంగ్లాదేశ్ లోని కేపుపరా, బెంగాల్ లోని సాగర్ ద్వీపం మధ్య ఈ అర్ధరాత్రి రెమాల్ తుఫాన్ తీరం దాటవచ్చునన్న హెచ్చరికల మధ్య పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సమీకృత పునరావాస చర్యలు చేపట్టింది. నాబన్నలోని రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసింది. కోల్ కత్తా పోలీస్ కేంద్ర కార్యాలయంలో మరోక కంట్రోల్ రూమ్ ను ప్రారంభించింది. తుపాన్ ప్రభావంతో కోల్ కత్తా ఎయిర్ పోర్టులో ఈ మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమానాల రాకపోకలను రద్దు చేశారు. ఇదిలా ఉండగా తుపాన్ సహాయక చర్యల భారత నావిక దళం సన్నద్ధంగా ఉంది. రెండు ఓడలను ప్రజల సహాయార్థం సముద్రంలో నిల్వ ఉంచారు. రెండు హెలికాప్టర్లను, తక్షణ సహాయం కోసం విమానాలను కూడా సిద్ధంగా ఉంచారు. కోల్ కత్తా, విశాఖపట్నంలో ప్రత్యేక బృందాలు ప్రజల సహాయార్థం సిద్ధంగా ఉన్నాయి.**(NSD)**

**AADHAR :** ఆధార్ వివరాలను ఉచితంగా అప్డేట్ చేసేందుకు జూన్ 14 చివరి తేదీగా UIDAI నిర్ణయించింది. జూన్ 14 తర్వాత ఆధార్ అప్డేట్ చేసుకొనేవారు రుసుము చెల్లించాల్సి ఉంటుందని UIDAI తెలిపింది. గత పదేళ్లుగా ఆధార్కార్డును ఎలాంటి అప్డేట్ చేసుకోనివారు ఈ ఉచిత అప్డేట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది . అయితే జూన్ 14 తర్వాత ఇప్పుడున్న పాత ఆధార్ కార్డు పనిచేయకుండా పోతుందని జరుగుతున్న ప్రచారాన్ని యూఐడీఏఐ ఖండించింది.**(DESK)**

**HAJ PILGRIMS :** చారిత్రక భారత హాజ్ యాత్రికుల మొదటి బృందం ఈరోజు జెడ్డా

ఎయిర్పోర్టుకు చేరుకుంది. వీరు అక్కడి నుంచి మక్కాకు  బస్సులకు బదులుగా అత్యంత వేగవంతమైన హర్మానియన్ రైలులో ప్రయాణిస్తున్నారు. ఈ రైలు గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ , సంబంధిత సౌదీ అధికారుల సమన్వయంతో యాత్రికుల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ ఏర్పాటు చేసింది. ఈ ఏడాది 32 వేల మంది భారత హజ్ యాత్రికులు ఈ ప్రత్యేక రైలు ప్రయాణాన్ని వినియోగించుకుంటారని అంచనా వేస్తున్నారు.**(NSD)**

**MLC POLL :** తెలంగాణలో రేపు జరిగే నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉపఎన్నిక పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఈ మూడు జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి మొత్తం 4లక్షల 63 వేల మందికి పైగా పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. దీని కోసం 605 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు . నవంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జనగామ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యుడిగా ఎన్నికవడంతో, తన ఎమ్మెల్సీ స్థానానికి రాజీనామా చేశారు. దీనితో ఉప ఎన్నిక అనివార్యమైంది. పోటీలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ జరుగుతుంది. పోలింగ్ సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులలో ఓటు హక్కు కలిగిన వారు, ఓటు వేసేందుకు గానూ ప్రత్యేక సెలవును ఎన్నికల సంఘం మంజూరు చేసింది. **(DESK)**

**ACC- ARMY CHIEF**

సైనిక దళాల ప్రధానాధికారి మనోజ్ పాండే పదవికాలన్ని జూన్ 30 వరకు పొడగించడానికి నియామకాల కేబినేట్ కమిటీ ఆమోదం తెలిపింది. సాధారణంగా ఈ నెల 31తో ఆయన పదవికాలం ముగుస్తుంది. 2022 ఏప్రిల్ 30న మనోజ్ పాండే సైనిక దళాల ప్రధాన అధికారిగా నియమితులయ్యారు. ఇంతకుముందు ఆయన సైనిక దళాల ఉపప్రధాన అధికారిగా ఉన్నారు**(NSD)**

**IPL :** ఐపీఎల్ 2024 టోర్నమెంట్ లో భాగంగా మరికొన్ని క్షణాల్లో చెన్నైలోని చిదంబరం మైదానంలో సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య ఫైనల్స్ జరుగుతుంది. టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ సీజన్ లో ఇరు జట్లూ లీగ్ దశ నుంచి మెరుగైన ప్రదర్శన చేసి , సమవుజ్జీలుగా ఫైనల్ చేరాయి. ఇప్పటివరకు హైదరాబాద్ , కోల్ కతా జట్లు చెరో నాలుగు సార్లు ఫైనల్ చేరగా , చెరో రెండు సార్లు ఐపీఎల్ విజేతలుగా నిలిచాయి. 7.30కు ప్రారంభమయ్యే మ్యాచ్ తో... మూడో టైటిల్ ఎవరిదో మరికొన్ని గంటల్లో తేలిపోతుంది.**(DESK)**

**MAVOISTS:** తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులోని భీమారం అటవీప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన బూబీట్రాప్స్ వల్ల ఇద్దరు ఆదివాసీ మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే పూసగుప్పా, ఉంజుపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు మార్గంపై మావోయిస్టులు చెట్లను నరికి పడవేయడంతో గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. మావోయిస్టులు చేస్తున్న ఇలాంటి క్రూర చర్యల వలన ఆస్తి నష్టం జరుగుతోందని, అమాయక ఆదివాసీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించబోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్.. మావోయిస్టులను హెచ్చరించారు.
**(PTC)**

**UP PM RALLY :** In Uttar Pradesh, campaigning is at its peak for the seventh and last phase of the election. Star campaigners of various political parties campaigned for their party candidates today. Prime Minister and senior BJP leader Narendra Modi addressed public meetings in Uttar Pradesh's Mirzapur, Mau and Bansgaon today. He said that the country has decided to form the BJP-NDA government for the third time because of its good intentions and policies. Mr Modi claimed that he is dedicated to the poor, dalits and backward people of the country. He added that reservations for Scheduled Castes, Scheduled Tribes, OBCs and other deprived groups will not be given to Muslims based on religion. Mr Modi said that under the Yogi government, action is being taken against the mafias. UP CM and senior BJP leader Yogi Adityanath addressed public meetings in Mirzapur, Chandauli, Ghazipur and Gorakhpur in favor of the party candidate today. Mr Yogi said that it is our fortune that we are seeing a new India under the leadership of Mr Modi. He said, the country is moving towards becoming a global power, and borders have been secured in 10 years. Samajwadi Party Chief Akhilesh Yadav addressed political gatherings in Salempur and Ballia today. He said that

today people were upset over the increasing inflation rate and unemployment. Farmers were cheated by false promises of doubling their income in BJP regime. He claimed that in BJP regime, loans of 25 lakh crore rupees have been waived for big houses, but if INDI bloc comes to power, we will waive all farmers' loan. Congress spokesperson Pawan Kheda addressed the media in Varanasi and said that the the farmers comunity is feeling cheated.

**AMIT SHAH RALLY :** Senior BJP leader and Union Minister Amit Shah has claimed that his Party has crossed 310 marks in the five phases of the ongoing Lok Sabha elections, and that the two phases are meant for the party to cross more 400 seats along with its National Democratic Alliance (NDA) partners. Addressing a rally in Bihar's Karakat today, Mr Shah urged people to vote for the NDA candidate from the Karakat parliamentary seat, saying, every vote polled in favour of NDA candidate will help Mr Modi to be the Prime Minister again. Bihar is voting in all seven phases of the Lok Sabha elections. Karakat seat will go to polls in the last phase on 1st June. The counting of votes is on 4th June.

**REV RAHUL GANDHI-HP RALLY :** Senior Congress leader Rahul Gandhi addressed an election rally today in Nahan, Sirmaur district, under the Shimla parliamentary seat of Himachal Pradesh. He campaigned in favor of Congress candidate Vinod Sultanpuri. The Congress leader said that this election is the first in history where the Congress is fighting to protect the Constitution. He said , Prime Minister Narendra Modi waived loans worth 16 lakh-crore rupees of 22 people in the last 10 years but could not give 9,000 crore rupees to deal with the disaster caused by monsoon rains in Himachal Pradesh last year , Rahul Gandhi will address an election rally in Una under the Hamirpur parliamentary constituency later in the day .

**REV. BIHAR CAMPAIGNING :** In Bihar, several senior leaders and star campaigners are hitting the campaigning trail for the seventh and final phase of Lok Sabha elections. Polling will be held on 1st of June in eight parliamentary constituencies. Addressing a public meeting in Jehanabad constituency BJP President JP Nadda claimed that NDA is going to clean sweep in Lok Sabha elections. He said voters have full faith in the leadership of Prime Minister Narendra Modi because he has given a stable government. The BJP President said the parties of INDI-Alliance will never work for welfare of people because they are indulged in corruption and they promote only their family members. Later, Mr. Nadda will address election rallies in Arrah and he said that for the Congress and RJD politics are means of looting public money and amassing wealth so the Central agencies are probing their corruption cases. Senior BJP leader and Union Home Minister Amit Shah is holding a public meeting in Dawood Nagar in Aurangabad in Karakat Lok Sabha constituency. After this he will address a public meeting in Bhabhua in Jagjivan stadium in Sasaram parliamentary constituency. Congress President Mallikarjun Kharge will hold a meeting in Mohania in Kaimur in support of the Grand Alliance candidate of Sasaram constituency. From, the Grand Alliance CPI-ML General Secretary Dipankar Bhattacharya held a public meeting in Dawood Nagar in Karakat parliamentary seat.

RJD leader Tejashwi Prasad Yadav is holding a public meeting in Buxar in support of the RJD candidate. RJD leader Manoj Jha has alleged BJP of pursuing vendetta politics by threatening to send RJD leader Tejashwi Prasad Yadav in jail after the elections. Talking to media persons in Patna Mr. Jha said Prime Minister Narendra Modi is giving these statements in desperation, because NDA is losing elections.

**PM-EX GRATIA :** Prime Minister Narendra Modi today announced assistance for the families of the deceased who lost their lives in tragic fire incidents in Gujarat and Delhi. In a social media post, PMO said, an ex-gratia of two lakh rupees from the Prime Minister's National Relief Fund would be provided to the next of kin of each deceased. The injured would be given 50 thousand rupees.

**ACC- ARMY CHIEF :** The Appointments Committee of Cabinet has approved the extension in service of Chief of the Army Staff General Manoj Pande for a period of one month up to 30th of June. The extension was given beyond his normal age of superannuation of 31st of this month. He was appointed as the Army Chief on 30th of April, 2022. He was commissioned in December 1982 in the Corps of Engineers (The Bombay Sappers). He held the appointment of Vice Chief of the Army Staff before taking over as the Chief of the Army Staff.

**REV. EVE. REMAL :** West Bengal Government is taking comprehensive relief and rehabilitation measures in view of Cyclone Remal, which is expected to make a landfall between Khepupara in Bangladesh and the Sagar Islands in Bengal midnight tonight. A special control room has been set up in the state secretariat, Nabanna. An 'Integrated Control Room' has also started working in Kolkata police headquarters to deal with the possible disaster. Kolkata Airport authorities have decided to suspend flight operations for 21 hours from today noon in view of the possible impact of the cyclone. Meanwhile, Indian Navy has also initiated preparatory actions to provide immediate and effective assistance in the wake of Cyclone Remal. It has readied two ships equipped with humanitarian assistance and disaster relief response and medical supplies for immediate deployment to ensure the safety and welfare of the affected populace. Additionally, Indian Naval aviation assets, including Sea King and Chetak helicopters as well as Dornier aircrafts, are on standby for rapid response. Specialised diving teams with equipment have been stationed in Kolkata and Visakhapatnam to provide prompt assistance. In addition, two flood relief teams each from Visakhapatnam and Chilka are ready for deployment at short notice.

**MAOISTS**: Two Adivasi women were seriously injured after Maoists planted booby traps in the forest area near Bhimaaram on the Telangana-Chhattisgarh border. Similarly, Maoists cut down trees across the road between Pusaguppa and Unjupalli villages and disrupted the movement of people. Bhadradri Kottaguden District Superintendent of Police Rohit Raj said that such brutal acts of the Maoists are causing serious damage to the property and lives of innocent adivasi people. He warned that such actions will not be tolerated. (PTC)---7

**MLC POLL**: The stage is set for the by-election to the Telangana Legislative Council from the Warangal-Khammam-Nalgonda graduates’ constituency tomorrow. Polling Will be held from 8am to 4pm . A total of 4.63 lakh graduates are eligible to cast their votes in this constituency spread over 34 assembly segments in the undivided districts of Warangal, Khammam and Nalgonda. Total 605 polling stations were set up. The vacancy arose after Palla Rajeshwar Reddy of BRS resigned following his election to the Assembly from the Jangaon constituency in the Assembly elections held in November 2023.Though there are 52 candidates in the fray, the main contest is among Congress, Bharat Rashtra Samithi (BRS) and Bharatiya Janata Party (BJP) candidates. Congress' Teenmar Mallanna, BJP's Premender Reddy and BRS' Ennala Rakesh Reddy are in the fray. In this election, the Congress party was supported by the CPI, CPM and Telangana Jana Samithi parties. Meanwhile, the Election Commission has made elaborate arrangements for peaceful conduct of the polling. Special casual leave was granted to central and state government employees, who are bonafide voters in the elections to state legislative council to enable them to exercise the right of franchise. (DESK)---15

**AADHAR**: UIDAI has fixed June 14 is the last date for the updating Aadhar details free of cost. The UIDAI has said that those who update their Aadhar after June 14 will have to pay the fee. Those who have not updated their Aadhar card in the last 10 years should take advantage of this free update facility. The UIDAI however refuted rumors that the existing Aadhar card will become inoperative after June 14. (DESK)